అనైతిక కలాపాలకు అడ్డాలుగా ఓయోలు

- నిఘా ఉండదు... రైడ్స్ జరగవు
- అన్ని నేరాలు అక్కడే... విచ్చల విడిగా ఏర్పాటు



మన తెలంగాణ/సిటీ బ్యూరో: ఓయోలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. క్యూర్ పరిధిలో ఎక్కడ పడితే అక్కడ ఓయో హోటళ్లు ఏర్పడడంతో వాటిని పర్యవేక్షించే వారు కరువయ్యారు. ఇలా ఏర్పడిన ఓయోలు డబ్బుల సంపాదన కోసం అడ్డాదారులు తొక్కుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉన్న ఓయో హోటళ్లలో చాలా అసాంఘిక కార్యకలాపాలు బయటపడుతున్నాయి. మా దాపూర్‌లో ఓ యువతి ఓయో హోటల్‌లో హత్యకు గురికావడంతో ఒక్కసారిగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చాలా అత్యాచారం కేసుల్లో బాధితులు తమపై ఓయో హోటల్‌లో అఘాయిత్యం జరిగినట్లు పోలీసులకు ఫిర్యాదులు వస్తున్నాయి. విశాకపట్టణానికి చెందిన యువతి తన ప్రియుడు శ్రీనివాస రవితేజతో కలిసి సోమవారం సాయంత్రం మాదాపూర్‌లోని ఓయో హోటల్‌కు వచ్చింది. ఇద్దరి మధ్య అర్ధరాత్రి గొడ జరగడంతో యువతిని రవితేజ హత్య చేసి పారిపోయాడు. విషయం తెలుసుకున్న హోటల్ సిబ్బంది ఆస్పత్రికి తరలించారు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే బాధితురాలు మృతిచెంది ఉంది. మరో కేసులో గొల్కొండకు చెందిన బాలికకు ఇంటిపక్కన ఉండే యువకుడు మాయ మాటలు చెప్పి నెక్నంపూర్‌లో హోటల్‌కు తీసుకుని వెళ్లి అత్యాచారం చేశాడు. తర్వాత బాలికను ఇంటి వద్ద వదిలి వెళ్లిపోయాడు. ఇంటి వద్ద తమ కూతురు కన్పించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ ఇంటిపక్కన ఉంటున్న యువకుడిపై అనుమానం వ్యక్తం చేయడంతో అదుపులోకి తీసుకుని విచారించగా అత్యాచారం విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో హోటల్ సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలించారు. అందులో బాలికను నిందితుడు హోటల్‌కు తీసుకుని వెళ్లినా కూడా మేనేజర్, అక్కడి సిబ్బంది అభ్యంతరం చెప్పకపోవడం గమనించారు. మైనర్ బాలికకు హోటల్‌కు తీసుకు వస్తే రూమ్ ఇవ్వకుండా నిరాకరించాలి, అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలి, కానీ ఈ కేసులో మేనేజర్ నిబంధనలు పాటించకపోవడంతో నిందితుడితోపాటు మేనేజర్‌ను పోక్సో కేసులో అరెస్టు చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఓయో రూములను అడ్డాగా చేసుకుని గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఓయో రూముల్లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలని, కఠిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

ఆదాయమే ధ్యేయం...

సంపాధనే ధ్యేయంగా పలువురు ఎక్కడపడితే అక్కడ ఓయో రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. స్థానికంగా ఉంటున్న అధికారుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోకుండానే హోటళ్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇలా ఏర్పాటు చేసిన యజమానులు సులభంగా డబ్బులు సంపాదించాలని ప్లాన్ వేసి అన్ని అసాంఘిక కార్యకలాపాలకు అనుమతి ఇస్తున్నారు. తమకు డబ్బులు ఇస్తే చాలు అందిరినీ మేనేజ్ చేస్తామని భావిస్తున్నారు. ఓయోల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని పోలీసులు, ఇతర అధికారులకు తెలిసినా అటువైపు చూడరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైడింగ్ ఉండదు, తనిఖీలు ఉండవని పలువురు ఆరోపిస్తున్నారు. ఎవరి ఇచ్చేది వారికి ఇవ్వడంతో అధికారులు ఇటువైపు కూడా చూడరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బురుజు మైసమ్మ తల్లి లడ్డూకు రూ.3.70 లక్షలు

మన తెలంగాణ/గండిపేట్: బండ్లగూడ జాగీర్ ఓల్డ్ విలేజ్ లోని బురుజు మైసమ్మ తల్లి ఆలయంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం ఉత్సాహంగా సాగి ంది. వేలంలో లడ్డూను రూ.3.70 లక్షలకు బుర్ర సుమన్ గౌడ్ దక్కించుకున్నారు. భక్తులు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది.

గణనాథుడి సేవలో ఎమ్మెల్యే కాలేరు

మన తెలంగాణ/కాచిగూడ: యంగ్ స్టార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెప్పల్‌బజార్‌లో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపాన్ని మంగళవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను శాలువతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ధాత్రిక్ కుటుంబసభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానానికి వేలాదిమంది భక్తులు హాజరై అన్నదాన ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పెద్దఎత్తున భక్తులు, యువకులు పాల్గొన్నారు.

60 ఏళ్ల పోక్సో నిందితుడికి ఏడేళ్ల జైలు

బాధితురాలికి రూ.2 లక్షల పరిహారం

మన తెలంగాణ/మాదన్నపేట్: ఆరేళ్ల బాలిక పై అసభ్యకరంగా ప్రవర్తించిన 60 ఏళ్ల నిందితుడికి పోక్సో కోర్టు 7 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.75వేల జరిమానా విధించింది. ఐఎస్‌సదన్ పోలీసు స్టేషన్ పరిధిలో చంపాపేట్‌లో ఎస్‌వి సమల్ అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ ఓ తల్లి ఆరేళ్ల కుమార్తె, 3 ఏండ్ల బాబును పెంచి పోషిస్తుంది. భర్త ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. 2020లో ఆ అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేసి మరో అపార్ట్‌మెంట్‌కు వెళ్లి వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తుంది. 2020 మార్చి 5న తన కొడుకు ఆరోగ్యం నిమిత్తం హాస్పటల్‌కు వెళ్లగా పాత అపార్ట్‌మెంట్‌కు చెందిన మోడుపుర హాజరత్ నాయుడు(60) సదర్ వాచ్‌మెన్ ఇంట్లోకి ప్రవేశించాడు. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఆరేళ్ల బాలిక పై అసభ్యకరంగా ప్రవర్తించాడు. అక్కడి స్థానికులు గమనించి నిందితుడిని పోలీసులకు అప్పజెప్పారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి పోక్సో కోర్టుకు తరలించగా ప్రత్యేక సెషన్స్ జడ్జి ఉదయ్ భాస్కర్ కేసు పూర్వోత్తరాలను పరిశీలించి నిందితుడికి 7 ఏళ్ల కారాగార శిక్షతో పాటు, రూ.75వేల జరిమానా విధించిన్నట్లు తీర్పు వెల్లడించారు. బాధిత కుటుంబానికి రూ.2లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించిన్నట్లు ఐఎస్‌సదన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు తెలిపారు.

ఆర్‌టీఏ కార్యాలయాల్లో దళారుల దందా

- రవాణా శాఖ కార్యాలయాల్లో చేతులు తడిపితేనే ఫైళ్లకు కదలిక
- ఏసీబీని ఆశ్రయిస్తున్న వాహనదారులు

ఫైల్

మన తెలంగాణ/సిటీ బ్యూరో: రవాణా శాఖ కార్యాలయాల్లో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చినప్పటికీ దళారుల జోక్యం మాత్రం తగ్గడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని సేవలకు తప్పనిసరిగా ఆర్‌టీఏ కార్యాలయాలను సందర్శించాల్సి రావడంతో వాహనదారులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలువురు చెబుతున్నారు. ఎల్‌ఎల్‌ఆర్, కొత్త వాహనాల రిజిస్ట్రేషన్, యాజమాన్య హక్కుల మార్పిడి వంటి సేవలకు దళారులు నిర్ణీత మొత్తాలను వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దళారుల ద్వారా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యం లభిస్తుండగా, నేరుగా వచ్చే వాహనదారులకు వివిధ కొర్రీలు పెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. సికింద్రాబాద్, బండ్లగూడ, మెహదీపట్నం, మలక్‌పేట, కొండాపూర్, మేడ్చల్ తదితర ఆర్‌టీఏ కార్యాలయాల వద్ద దళారులు తిష్టవేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. మరోవైపు కార్యాలయాల్లో ఏజెంట్లకు ప్రవేశం లేదని అధికారులు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ, వాటి అమలు పూ ర్తిస్థాయిలో జరగడం లేదనే విమర్శలు ఉన్నాయి. సిబ్బంది కొరతతో హెల్ప్‌డెస్క్‌లు కూడా నామమాత్రంగా మారాయని, సరైన సమాచారం అందక వాహనదారులు దళారులను ఆశ్రయిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. దళారులు, అధికారుల వ్యవహారశైలితో విసిగిపోయిన కొందరు వాహనదారులు ఏసీబీని ఆశ్రయిస్తున్నట్లు సమాచారం. గత మేలో మేడ్చల్, నాగోల్, కొండాపూర్ ఆర్‌టీఓ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పెండింగ్ ఫైళ్లు, రిజిస్ట్రేషన్లు, డ్రైవింగ్ లైసెన్సుల ప్రక్రియను పరిశీలించారు. తాజాగా బండ్లగూడ ఆర్‌టీఓ కార్యాలయంలోనూ ఏసీబీ తనిఖీలు నిర్వహించి కీలక ఫైళ్లను పరిశీలించినట్లు సమాచారం.

విద్యాప్రమాణాలు పెంచే దిశగా అధ్యాపకులు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రియాంక

మన తెలంగాణ/నాంపల్లి: విద్యార్థుల విద్యాప్రమాణాలు,ఉత్తీర్ణిత శాతం పెంచే దిశగా ఆధ్యాపకులు ప్రత్యేక కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆలా కోరారు.వారికి మెను ప్రకారం సమయానికి ఆహార పదార్థాలు అందించాలి, కళాశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలకు ఉపక్రమించాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వ నాంపల్లి బాలుర జూనియర్ కళాశాలను సందర్శించారు.కళాశాల భవన పరిస్థితి, గదులు, విద్యార్థుల సౌకర్యాలు, మౌలిక వసతులను లోపలి తిరిగి స్వయంగా పరిశీలించారు. జూనియర్ కళాశాలతోపాటువృత్తి విద్యాకళాశాల సమగ్ర ఇంటిగ్రేటెడ్ భవన నిర్మాణం గురించి ఎస్టిమేషన్‌ను సిద్ధం చేశామని ఆధ్యాపకులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. కళాశాల పాత భవనం అత్యంత ప్రమాదకరంగా ఉందని, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదాలు పొంచి ఉన్నాయని పలువురు ఆమెకు వివరించారు. విద్యార్థుల భద్రత దృష్ట్యా ప్రత్యామ్నాయంగా వేరే చోటకి తరలించాలన్నారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. మన్నాన్ ట్రస్ట్ సెంట్రలైజ్‌డ్ కిచెన్ ద్వారా సరఫర అవుతున్న అల్పాహారం, మధ్యాహ్నం భోజనం నాణ్యతను ఆమె పరిశీలించారు.మెనూ ప్రకారం నాణ్యతమైన ఆహారం విద్యార్థులకు సకాలంలో అందించాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి దాసరి వడ్డెన్న,నాంపల్లి తాహశీల్దార్ నయిముద్దీన్, ప్రిన్స్‌పాల్ విఘ్నేశ్వర్, జీవీజేసీ ఇన్‌ఛార్జి ప్రిన్స్‌పాల్ సైదమ్మ పలువురు ఆధ్యాపకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిత్యం అందుబాటులో ఉంటా

- యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి

మన తెలంగాణ/హిమాయత్ నగర్ : జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ కు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై & సీవరేజ్ బోర్డు ఉద్యోగుల ప్రతినిధి యూనియన్‌గా రెండు సంవత్సరాల కాలానికి గుర్తించాలని,తెలంగాణ స్పెషల్ కమిషనర్ ఆఫ్ లేబర్, హైదరాబాద్ సిఫారసు మేరకు ఖైరతాబాద్, జలమండలి కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అధికారిక గుర్తింపు కార్మిక సంఘం ధ్రువీకరణ పత్రంతో పాటు క్రమశిక్షణ నియమావళిని యూనియన్ అధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డికి మెట్రో పాలిటన్ వాటర్ సప్లై & సీవరేజ్ బోర్డు ఎండి అశోక్ రెడ్డి అందజేసి మాట్లాడారు.ఈ గుర్తింపు 21092026 నుండి రెండు సంవత్సరాల పాటు అమల్లో ఉంటుందని, కొత్తగా వెరిఫికేషన్ నిర్వహించి మరో యూనియన్‌కు గుర్తింపు ఇచ్చే వరకు ఈ గుర్తింపు కొనసాగుతుందన్నారు. అనంతరం మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జలమండలి ఎంప్లాయీస్ యూనియన్ ను మెజారిటీ యూనియన్‌గా అవతరింప జేసిన జలమండలి ఉద్యోగ, కార్మికులకు ధన్యవాదాలు తెలియజేస్తూ వారి సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి నిత్యం అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి టి. టి. రాఘవేంద్రరాజ్, అసోసియేట్ ప్రెసిడెంట్ లు అల్లి శ్రవణ్ కుమార్, ఎండి. జహంగీర్, నాయకులూ చంద్రశేఖర్, ఏం. రాజా, శంకర్ ప్రకాష్, నర్సింగ్ రావు, పి. చంద్రశేఖర్, ఏం. రాంచందర్, బి. మహేష్, అజైనాథ్, జైరాజ్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రికవరీ ఆఫీసర్ కార్యాలయం
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ -1 హైదరాబాద్ వద్ద
3వ అంతస్తు, త్రివేణి కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ - 500001

ఫారం నెం. 13
అమ్మకం ప్రకటన
రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ & ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్ 1993తో చదువబడే ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్స్ 38, 52(2) క్రింద

R.P.No. 374/2017 IN O.A.No. 774/2014

వీరి మధ్య:
బ్యాంక్ ఆఫ్ బరోడా, తిలక్ నగర్ శాఖ, హైదరాబాద్
వారి ప్రతినిధిగా జీపీఏ హోల్డర్ - సర్టిఫికేట్ హోల్డర్
మరియు
శ్రీ తనిగై అరసు వెంకటేశన్ మరియు ఇతరులు - సర్టిఫికేట్ డెటార్

బ్యాంక్ ఆఫ్ బరోడా, తిలక్ నగర్ బ్రాంచ్, హైదరాబాద్ మరియు శ్రీ తనిగై అరసు వెంకటేశన్ మరియు ఇతరుల మధ్య రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ అండ్ బ్యాంక్రప్టసీ యాక్ట్, 1993లోని సెక్షన్ 19 (22) క్రింద గౌరవనీయ ప్రెసైడింగ్ ఆఫీసర్, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్-1 హైదరాబాద్ ద్వారా ఓ.ఎ. నెం. 774/2014లో ఆర్.పి. నెం. 374/2017 ప్రకారం రికవరీ సర్టిఫికేట్ జారీ చేయబడినది మరియు అది అమలు కొరకు దిగువ సంతకందారుకు పంపబడినది.

2. దిగువ సర్టిఫికేట్ డెటార్ల నుండి ఆదాయ పన్ను చట్టం 1961కు 2వ మరియు 3వ షెడ్యూల్ క్రింద రికవరీ సర్టిఫికేట్‌లో పేర్కొన్న విధంగా రూ. 41,04,930/- (రూపాయలు నలభై ఒక్క లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై మాత్రమే) వడ్డీ మరియు ఖర్చులతో పాటు వసూలు చేయుటకు ఓ.ఎ. నెం. 774/2014 లో ఆర్.పి.నెం. 374/2017 లో దిగువ సంతకందారు రికవరీ ప్రొసీడింగ్స్ చేపట్టినారు.
1. శ్రీ తనిగై అరసు వెంకటేశన్, కొత్త నెం.7, పాత నెం. 33, శ్రీనివాసన్ స్ట్రీట్, అయనవరం, చెన్నై మరియు : 2462, డాన్ డ్రైవ్, సిడ్నీ ఎన్‌ఎ-69162. .... సర్టిఫికేట్ డెటార్ నెం. 1
2. శ్రీమతి భువనేశ్వరి నాగరాజన్, కొత్త నెం.7, పాత నెం.33, శ్రీనివాసన్ స్ట్రీట్, అయనవరం, చెన్నై మరియు : 2462, డాన్ డ్రైవ్, సిడ్నీ ఎన్‌ఎ-69162. .... సర్టిఫికేట్ డెటార్ నెం. 2
3. శ్రీమతి శకుంతల స్వామినాథన్, కొత్త నెం.7, పాత నెం.33, శ్రీనివాసన్ స్ట్రీట్, అయనవరం, చెన్నై మరియు : 2462, డాన్ డ్రైవ్, సిడ్నీ ఎన్‌ఎ-69162. .... సర్టిఫికేట్ డెటార్ నెం. 3

3. రికవరీ సర్టిఫికేట్ సంతృప్తిపై వాటికి జతచేసిన షెడ్యూల్‌లో తెలిపిన తనఖా / జత చేసిన ఆస్తుల అమ్మకానికి దిగువ సంతకందారు ఉత్తర్వులు జారీ చేశారు.
4. అసలు దరఖాస్తు దాఖలు తేదీ నుండి జారీ చేసిన రికవరీ సర్టిఫికేట్ ప్రకారం **తేది: 05.11.2026** నాటికి (అమ్మకానికి నిర్ణయించిన తేది) **రూ. 41,04,930/- (రూపాయలు నలభై ఒక్క లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై మాత్రమే)** (డిక్రీ మొత్తము) ప్లస్ వడ్డీ మరియు ఖర్చులు మరియు మొదలైనవాటితో చెల్లించవలసి ఉన్నది.
5. వాయిదా ఉత్తర్వు లేనట్లయితే సదరు ఆస్తి దిగువ సంతకందారుచే ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : HTTPS://BAANKNET.COM ద్వారా **తేది: 05.11.2026న ఉ.11.00 గం.ల మరియు 11.30 గం.ల** మధ్య ఆటో పొడిగింపు నిబంధనతో అంటే వేలం ముగిసేముందు ఆఖరి మూడు నిమిషాలలో బిడ్డు వేస్తే ప్రతిసారి నిమిషాల పొడిగింపుతో సదరు ఆస్తి విక్రయించబడుతుందని ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.
6. సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ పి.ఎస్.బి. అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్., యొక్క వెబ్‌సైట్ : **HTTPS://BAANKNET.COM** వెబ్‌సైట్ : **WWW.BAANKNET.COM/EAUCTIONPSB/HOME**, ఇ-మెయిల్ : **SUPPORT.BAANKNET@ PSBALLIANCE.COM**, మొబైల్ నెం. **8291220220**. ద్వారా ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా బిడ్డింగ్ నిర్వహించబడుతుంది.
7. ఇ-వేలం బిడ్డు ఫారం, డిక్లరేషన్ ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలతో కలిగిన ఇ-వేలం టెండర్ డాక్యుమెంట్ వెబ్‌సైట్: **HTTPS://WWW.BAANKNET.COM** లో లభించును.
8. సర్టిఫికేట్ డెటార్ పేరున ఉన్న ఆస్తి విక్రయించబడుతుంది మరియు వారు ఇప్పటి వరకు నిర్ధారించిన విధంగా సదరు ఆస్తికి అనుబంధంగా ఉన్న రుణ బాధ్యతలు మరియు క్లెయిములు షెడ్యూల్ ఆస్తిలో పేర్కొన్నబడినవి.
9. షెడ్యూల్‌లో పేర్కొన్న లాట్లలో ఉన్న ఆస్తి అమ్మబడుతుంది. అమ్మకం ద్వారా వసూలైన మొత్తం ఆస్తి భాగం అమ్మకం ద్వారా సంతృప్తికరంగా ఉన్నట్లయితే మిగిలిన వాటికి సంబంధించి అమ్మకం వెంటనే నిలిపివేయబడుతుంది. ఏదైనా ఆస్తికి సంబంధించి పాట నిర్ధారించబడితే పైన తెలిపిన సర్టిఫికేట్‌లో పేర్కొన్న మొత్తం, పైన తెలిపిన సర్టిఫికేట్ ప్రకారం చెల్లించవలసిన వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకం ధరతో సహా) అమ్మకం నిర్వహించే అధికారికి చెల్లించినట్లయితే లేదా సదరు మొత్తానికి, వడ్డీ మరియు ఖర్చులను దిగువ సంతకందారుకు చెల్లించినట్లుగా అతని సంతృప్తి మేరకు రుజువు దాఖలు చేస్తే ఆస్తి అమ్మకము నిలిపివేయబడుతుంది.
10. ఈ అమ్మకానికి సంబంధించి ఏ అధికారి లేదా ఇతర వ్యక్తి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బిడ్డు వేయుట నిర్వహించరు, అమ్మబడే ఆస్తిలో ఎటువంటి ప్రయోజనం పొందరు లేదా పొందుటకు ప్రయత్నించరు. సదరు అమ్మకము ఆదాయ పన్ను చట్టం 1961కు రెండవ షెడ్యూల్‌లో నిర్దేశించిన నిబంధనలకు మరియు ఆదాయ పన్ను సర్టిఫికేట్ ప్రొసీడింగ్స్ రూల్స్ 1962, అందులోని రూల్స్‌కు లోబడి ఉంటుంది మరియు దిగువ తెలిపిన తదుపరి అనుబంధనలకు అనుగుణంగా ఉంటుంది.

నియమ నిబంధనలు
i) జతచేయబడిన షెడ్యూల్‌లో పేర్కొన్న వివరాలు, దిగువ సంతకందారు ఉత్తమ పరిజ్ఞానం మేరకు పేర్కొనబడ్డాయి. కానీ ఈ ప్రకటనలోని ఏదైనా పొరపాటు, తప్పుడు ప్రకటన లేదా విస్మరణకు దిగువ సంతకందారు బాధ్యత వహించరు.
ii) ఈ ఆస్తిని రిజర్వ్ ధర **రూ. 1,34,11,000/- (రూపాయలు ఒక కోటి ముప్పై నాలుగు లక్షల పదకొండు వేలు మాత్రమే)** కంటే తక్కువకు విక్రయించబడదు.
iii) బిడ్డింగ్‌లను పెంచవలసిన మొత్తాలు **రూ. 1,00,000/- (రూపాయలు ఒక లక్ష మాత్రమే)** లేదా అటువంటి గుణిజాలలో ఉంటాయి.
iv) బిడ్ దరఖాస్తును సమర్పించడానికి మరియు బయానా చెల్లించడానికి చివరి **తేది: 03.11.2026న సా. 4.00 గం.ల లోగా.**
v) బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్‌నెట్ కనెక్టివిటీ బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్‌నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి డిఆర్‌టి/ బ్యాంక్/ సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు.
vi) అత్యధిక బిడ్డర్ ఆస్తి కొనుగోలుదారుగా ప్రకటించబడతారు, అయితే అతను చట్టబద్ధంగా బిడ్ వేయడానికి అర్హత కలిగి ఉండాలి మరియు అతను బిడ్ చేసిన మొత్తం రిజర్వ్ ధర కంటే తక్కువ కాకూడదు. ప్రతిపాదించిన ధర స్పష్టంగా తక్కువగా ఉన్నట్లు అనిపించినప్పుడు, అత్యధిక బిడ్‌ను తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు ఉంటుంది.
vii) ప్రతి లాట్‌కు విడిగా రిజర్వ్ ధరలో 10% చొప్పున బయానా మొత్తం చెల్లించాలి. ఒకటి కంటే ఎక్కువ లాట్‌లు ఉన్నట్లయితే **బ్యాంక్ ఆఫ్ బరోడా, ROSAR బ్రాంచ్, హైదరాబాద్, హైదరాబాద్, IFSC కోడ్: BARB0SARHYD** ద్వారా ఖాతా నెం. **61990015181869** జమ చేయుటకు RTGS/NEFT/ఫండ్ బదిలీ ద్వారా చెల్లించాలి.
viii) ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి వివరాలను తెలుసుకోవడానికి మరియు షెడ్యూల్ ఆస్తిని తనిఖీ చేయడానికి శ్రీ ప్రమోద్ కుమార్, చీఫ్ మేనేజర్ & బిహెచ్, **ROSAR** బ్రాంచ్, హైదరాబాద్ మెట్రో, మొబైల్ నెం. 8877171915, ఇ-మెయిల్ : vjahyd@bankofbaroda.co.in వద్ద సంప్రదించవచ్చు.
ix) కాబోయే బిడ్డర్లు బ్యాంకు వద్ద ఉన్న టైటిల్ డీడ్‌ల కాపీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, మరియు ఆస్తిపై ఉన్న టైటిల్ మరియు ఏదైనా భారం (ఎన్‌కంబరెన్స్) గురించి తగిన శ్రద్ధ వహించి, సంతృప్తి చెందడానికి తాజా ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ మరియు ఇతర రెవెన్యూ/ మున్సిపల్ రికార్డులను సరిచూసుకోవాలని సూచించడమైనది.
x) విజయవంతమైన బిడ్డర్, వేలం ముగిసిన తర్వాత బయానా సర్దుబాటు చేశాక, తుది బిడ్ మొత్తంలో 25%తో పాటు, రూ. 1000/- వరకు 2% చొప్పున మరియు ఆ మొత్తం రూ. 1000/- దాటిన తర్వాత మొత్తానికి 1% చొప్పున పౌండేజ్ ఫీజును కలిపి, తదుపరి వేలం రోజున మధ్యాహ్నం 3.00 గంటలలోపు, పైన పేరా 'vii'లో పేర్కొన్న వివరాల ప్రకారం సదరు ఖాతాలో జమ చేయాలి. ఒకవేళ మరుసటి రోజు ప్రభుత్వ సెలవుదినం, రెండవ శనివారం లేదా ఆదివారం అయితే, అప్పుడు ఆ తర్వాత మొదటి పనిదినం నాడు జమ చేయాలి.
xi) విజయవంతమైన బిడ్డర్, ఆస్తి అమ్మకం జరిగిన తేదీ నుండి 15వ రోజున లేదా అంతకంటే ముందు, ఆ రోజును మినహాయించి, అమ్మకం ద్వారా వచ్చిన మొత్తంలో మిగిలిన 75% మొత్తాన్ని డిపాజిట్ చేయాలి, ఒకవేళ 15వ రోజు రెండవ శనివారం, ఆదివారం లేదా ఏదైనా ప్రభుత్వ సెలవుదినం అయితే, అప్పుడు 15వ రోజు తర్వాత వచ్చే మొదటి పనిదినం నాడు, పైన పేరా 'vii'లో పేర్కొన్న విధంగా నిర్దేశించిన పద్ధతిలో చెల్లించాలి.
xii) పైన పేర్కొన్న కాలపరిమితిలోగా చెల్లింపు చేయడంలో విఫలమైతే, కొత్త అమ్మకం ప్రకటన జారీ చేసిన తర్వాత ఆస్తిని తిరిగి అమ్మబడుతుంది. అమ్మకం ఖర్చులను భరించిన తర్వాత, డిపాజిట్‌ను, దిగువ సంతకందారు సముచితమని భావిస్తే, ప్రభుత్వానికి జప్తు చేయవచ్చు మరియు చెల్లింపులో విఫలమైన కొనుగోలుదారు ఆస్తిపై లేదా తదనంతరం అమ్మబడే మొత్తంలోని ఏదైనా భాగంపై తనకున్న అన్ని హక్కులను వదులుకోవాలి.
xiii) అమ్మకం ద్వారా రాబట్టాల్సిన మొత్తం, ఆస్తిలోని కొంత భాగాన్ని అమ్మడం ద్వారా తీరిపోయినట్లయితే, ఆ అమ్మకం రద్దు చేయబడుతుంది. మిగిలిన వాటికి సంబంధించి అమ్మకం తక్షణమే నిలిపివేయబడుతుంది. ఏదైనా ఆస్తి స్థలాన్ని వేలం వేయడానికి ముందు, పైన పేర్కొన్న సర్టిఫికేట్‌లో పేర్కొన్న మొత్తం, ఆ సర్టిఫికేట్ ప్రకారం చెల్లించవలసిన వడ్డీ మరియు ఖర్చులు (అమ్మకం ఖర్చుతో సహా) అమ్మకం నిర్వహిస్తున్న అధికారికి చెల్లించినా లేదా అటువంటి మొత్తం, వడ్డీ మరియు ఖర్చులు దిగువ సంతకందారుకు చెల్లించబడ్డాయని అతని సంతృప్తి మేరకు రుజువు ఇచ్చినా కూడా అమ్మకం నిలిపివేయబడుతుంది.
xiv) ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడే అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిన అమ్మబడును.

ఆస్తి షెడ్యూలు
సేల్ డీడ్ నెం. 4513/2008 తేది: 23.08.2008 ప్రకారం సమోదై సర్టిఫికేట్ డెటార్ నెం. 2 శ్రీమతి నాగరాజన్ భువనేశ్వరి పేరున కలిగి ఉన్నది.
తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, మేడ్చల్ మండలం, గుండ్లపోచంపల్లి గ్రామం మరియు గ్రామపంచాయతీలో గల సర్వే నెం.లు 402, 403, 404, 405 మరియు 406 లలో ఎలివేషన్స్ ఫామ్ మెడోస్ (2376 చ.అ.ల విస్తీర్ణం ప్లింత్ ఏరియా కలిగి ఉన్నది)గా పిలువబడే వెంచర్‌లో 180.80 చ.గ.ల విస్తీర్ణం ప్లాట్ నెం. 9 పై నగం పూర్తయిన ఇండిపెండెంట్ డూప్లెక్స్ ఇల్లు (హెడ్ రూముతో (గ్రౌండ్ + ఒక పై అంతస్తు) గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 8, **దక్షిణం:** ప్లాట్ నెం. 10, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్రహరీ గోడ మరియు పొరుగువారి భూమి.

ఈ 17 సెప్టెంబర్, 2026న హైదరాబాద్ వద్ద ఈ ట్రిబ్యునల్ యొక్క సీలుచేసి నాచే ఇవ్వబడింది.

(బి. సత్య హరి) రికవరీ అధికారి
డెట్ రికవరీ ట్రిబ్యునల్-1 హైదరాబాద్

'పూటకూళ్లవ్వ' ఆవిష్కరణ

మన తెలంగాణ/హిమాయత్‌నగర్: ప్రముఖ రచయిత్రి మాదారపు వాణిశ్రీ రచించిన 'పూటకూళ్ళవ్వ'నవల పుస్తకావిష్కరణ సభ దక్కన్ హెరిటేజ్ అకాడమి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం హిమాయత్ నగర్, ఆక్స్ ఫర్డ్ గ్రా మర్ స్కూల్లో జరిగింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం అసోసియేట్ ప్రొ. డా. ఎస్. రఘు అధ్యక్షత వహించగా, నవతెలంగాణ అసోసియేట్ ఎడిటర్ కె. ఆనందాచారి నవలను ఆవిష్కరించారు. ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమా ర్ ఆత్మీయ వాక్యాలు అందించగా, ప్రముఖ కవయి త్రి, విమర్శకురాలు డా. కొండపల్లి నిహారిణి నవలపై సమీక్ష చేశారు. ప్రొ డా. ఎస్. రఘు మాట్లాడుతూ 'పూటకూళ్ళవ్వ' నవల తనకు ఆర్.కె. నారాయణ్'మాల్గుడి డేస్'ను గుర్తు చేసిందన్నారు. పాత్రల మధ్య సంబంధాల ద్వారా మానవీయ విలువలను ఆవిష్కరించిన తీరు ప్రశంసనీయమన్నారు.కె. ఆనందాచారి మాట్లాడుతూ పుస్తకాలు సమాజాన్ని ప్రతిబింబించడంతో పాటు దానితో సంభాషిస్తాయని, రచయిత చుట్టూ ఉన్న జీవితాన్ని నిశితంగా పరిశీలించినప్పుడే సహజమైన పాత్రలు, విశ్వసనీయమైన సంఘటనలు సాహిత్యంలో రూపుదిద్దుకుంటాయని పేర్కొన్నారు. మణికొండ వేదకుమార్ మాట్లాడుతూ సాహిత్య సృజనను ప్రోత్సహించడం, కొత్త రచనలను పాఠకులకు పరిచయం చేయడం సాహిత్య సంస్థల బాధ్యతల్లో భాగమని వివరించారు. డా. కొండపల్లి నిహారిణి నవలపై సమీక్ష చేస్తూ ఇతివృత్తం, పాత్రల నిర్మాణం, కథన పద్ధతి, భాష, శైలి, మానవ సంబంధాల చిత్రణను విశ్లేషించారు. పాత్రలు కథను ముందుకు నడిపించే సాధనాలుగా కాకుండా స్వతంత్ర వ్యక్తిత్వంతో రూపుదిద్దు కున్నాయని తెలిపారు. ఈ ఆవిష్కరణ సభలో రచయిత్రి మాదారపు వాణిశ్రీ తో పాటు సాహితీవేత్తలు, కవులు, రచయితలు, పరిశోధకులు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
LOST OF DOCUMENTS
General Public are hereby informed that my client **(1) INDU SOWJANYA (2) BINDU LAVANYA,** BOTH twin daughters of late Dr C.Mani, age about 40 years, OCC: doctor R/O. 3485, MIG street NO:6, vidyuth nagar, phase-2, tellapur panchayathi, ramachandrapuram mandal, medak district-502032 TG and House no 1-59-146 & 185/ASP/1905, Aparna serene park Apts, opp HCU, masjidbanda, serilingampally, kondapur, R.R dist -500084 is hereby declare that my clients father Dr C.Mani Was Married With Vanajakshamma And They Blessed With Twins Daughters In The Year 1986 And There After Due To Some Un Avoidable Circumstances The Marriage Was Not Succeed And Both Got Separated And Mother Left The Children's, Since 15 Years The Mother Of My Client Has Left The Company Of Her Husband And My Clients Are Brought up By The Father Of My Client, My Clients Father Has Purchased A Flat Through Reg Sale Deed Vide Document Number 9604 Of 2012 Dated 21-07-2012 At SRO Uppal Vide Flat No F-507 Fifth Floor Admeasuring 1130sft (Including Common Area) One Car Parking 100sft Together With Undivided Share Of Land Admeasuring 40.00 square Yards, And The Name Of The Apartment Marigold, Block F, In AAKRUTHI TOWNSHIP, In Survey No 149 &150 Situated At Boduppal Under HMDA, Old Ranga Reddy District Vide Tax Pin No 1197017952, Unfortunately The Father Died On 05-04-2026 By Leaving Behind My Clients As His Successors And Legal Representatives and the original document has been misplaced and lost with great efforts we could not succeed to trace the same as and when we found the original we withdrwal this lost of documents notice.
If any person(s), firms, banks or financial institutions etc., HAS/HAVE found into there custody it will be treated as void in nature hereafter and no claims shall be entertained.
Sd/- M/S. WISDOM LAW CHAMBERS
MAHMOOD KHAN
Advocate & Associates,
11-6-650, Red Hills, Nampally,
Hyderabad. Cell: 9346767912

సాధారణ బహిరంగ ప్రకటన
అందరూమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ మెస్సర్స్ ది ఏరియా మేనేజర్ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, సంగారెడ్డి బ్రాంచ్ వారు జిల్లా రిజిస్ట్రేషన్ మెదక్ ఎట్ సంగారెడ్డి అధికార పరిధి క్రింద మరియు ఎస్ఆర్ఓ మెదక్ ఎట్ సంగారెడ్డి పరిధిలో ఆం.ప్ర, మెదక్ జిల్లా, పటాన్‌చెరు మున్సిపాలిటీ, బిహెచ్ఇఎల్ కాలనీలో గల 245 చ.గ.లు లేదా 204.84 చ.మీ.ల విస్తీర్ణము అలాగే 1014 చ.అ.ల ప్లింత్ ఏరియా రూఫ్‌తో సర్వే నెం.లు 557, 558, 559లోని ప్లాట్ నెం. 07పై నిర్మించిన ఇ.నెం. 8-5/1 యావత్తుకు సంబంధించి స్వంతంగా నిర్మించిన ఇల్లు శ్రీ ఎస్. విశ్వ సాగర్ తండ్రి శ్రీ రామ్ మూర్తికి గృహ రుణము ఏర్పాటు చేయుటకు ఉద్దేశిస్తున్నారు.
శ్రీ ఎస్. విశ్వసాగర్ తండ్రి శ్రీ రామ్ మూర్తి పైన తెలిపిన ఆస్తికి యజమాని మరియు స్వాధీనదారు దానిని డాక్యుమెంట్ నెం. 225/2012 తేది: 06.01.2012 గల రిజిస్టర్డ్ సేల్ డీడ్ ద్వారా పొందారు. డాక్యుమెంట్ నెం. 225/2012 తేది: 06.01.2012 గల ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ మరియు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ అనగా ఎస్ఆర్ఓ సంగారెడ్డి వద్ద నమోదైన రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 830/1982 తేది: 18.02.1982 గలవి కనబడుటలేదని తెలిపారు. ఈ విషయంలో ఎస్‌హెచ్ఓ, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ సమక్షంలో ఫిర్యాదు నెం. 1520100326131 3577168 తేది: 10.03.2026 ప్రకారం పోలీస్ ఫిర్యాదును కూడా దాఖలు చేసారు.
ఎవరేని వ్యక్తిగత బ్యాంకులు & ఆర్థిక సంస్థలు వ్యక్తి లేదా ప్రైవేట్, ఏదేని ప్రభుత్వం లేదా దాని ఏజెన్సీలు సదరు ఆస్తి పై హక్కులు, క్లెయిము, మార్టిగేజ్‌లు, కోర్టు కేసులు వగైరా ఉంటే ఈ నోటీస్ ప్రచురణ తేది నుండి 15 రోజులు (పనిదిన రోజులు)లోగా సంబంధిత అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును. విఫలమైనచో నా క్లయింట్ వద్ద ప్రకారం ముందుకు సాగెదరు మరియు గృహ రుణము ఏర్పాటు చేసెదరు. గడువు తేదీ తరువాత వచ్చిన అభ్యంతరములు పరిశీలించబడవు మరియు నా క్లయింట్ బాధ్యత వహించదు.
తేది: 22.09.2026
ప్రదేశం: సంగారెడ్డి, తెలంగాణ
హైదరాబాద్
సం/- ఎ.జ్యోతి, అడ్వకేట్
ఇ.నెం. 16-2-323 (2-13/31), ఎస్.ఎస్. కాలనీ, వసంతనగర్ కాలనీ దగ్గర, (తెలంగాణ).
సెల్: 7993833944

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, M-M DISTRICT, AT : MEDCHAL.
O.S. NO. 627 OF 2026.
Between:
Smt. Satkuri Laxmi another.
....PLAINTIFFS.
Vs.
The Tahsildar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District and another.
....DEFENDANTS.
NOTICE
To,
All Concerned.
....DEFENDANT No 2.
Sir/Madam,
Please take notice that the plaintiffs have filed suit for declaration to declare them for their legal status of late Satkuri Krishna @ Mangali Krishna in O.S. No. 627 of 2026 on the file of above Court and the same is posted to **12-10-2026** for appearance and objections if any. Incase anybody has got any objections, to be present either yourself in person or through agent before the above Court **at 10.30 A.M. on 12-10-2026** Otherwise the matter will be decided in ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- M. Rajesh,
Advocate,
H.No. 41-127/1,Sanjayapuri Colony, Block-B, Jagathgirigutta, Kukatpally, Hyderabad.
Cell: 8885544237
COUNSEL FOR PLAINTIFFS.

PUBLIC NOTICE
The general public is hereby informed that my clients **Ms. Velpula Shoba Rani, D/o Velpula Ramaswamy; Mr. Velpula Sanjay Sagar, S/o Velpula Ramaswamy and Ms. Velpula Priyanka** are the children of Sri Velpula Ramaswamy and Late Velpula Prameela. That in the year 1992 their parents have constructed the house bearing H.No. 7-71/59 at Maheshwarinagar, Habshiguda, Hyderabad from out the Streedhan funds provided by their deceased mother Late Velpula Prameela and to that effect they have entered into an M.O.U. My client's deceased mother has executed a gift deed in favour of my clients bequeathing equal share to each of my clients. My clients' father Velpula Ramaswamy S/o V. Pochaiah is now suffering with cancer for the past 8 months and is unable to understand what he is doing. My clients being the joint owners of the said house property has filed a suit O.S. No.453 of 2026 against their father on the file of the Hon'ble II Additional Senior Civil Judge, Medchal Malkajgiri, at Kushaiguda and I.A. No.165 of 2026 seeking ad-interim Injunction against the Respondent and the Hon'ble Court has passed an order vide order dated 29.07.2026 passed in I.A. No.165 of 2026 in O.S. No.453 of 2026 granting temporary injunction protecting the interests of Plaintiffs much less possession of Plaintiffs till the disposal of the suit restraining the Defendant from creating any third party interest through Document No.265/1992 over the suit schedule property.
My clients being the joint owners of the property hereby warn the general public not to deal with their father in any manner with respect to the said property otherwise they shall be doing so at their own risk and costs and my clients are not binding for any such transactions.
Sd/- K. DAYAKAR,
Advocate,
Plot No. C-62, Road No. 15, Green Park Colony, Saroornagar, Hyderabad - 500035.
Cell No. 98859 20200

IN THE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE: IBRAHIMPATAN. R.R. DISTRICT. AT : IBRAHIMPATAN.
O.S. NO. 158 OF 2026
BETWEEN:
Mohammed Khadeer & others
...Plaintiffs
AND
The Tahsildhar Ibrahimpatan Mandal & All concerned
...Defendants
Please take notice that, the above suit filed by the plaintiffs against defendants for declaration declaring the plaintiffs are the legal heirs of deceased Late Mohammed Fathima Begum W/o Late Sardhar Khan, who died on 14-05-2016, in respect of the suit schedule property to declare them as legal heirs and the above suit is posted on **28-09-2026**, if anybody having any objections, claims whatsoever may appear before the above said court **at. 10-30 A.M.,** on the above mentioned date, failing which matter will be decided ex-parte.
// BY ORDER OF THE HON'BLE COURT//
Sd/- M/s. BANDA JANGAIAH,
(TS/1182/2021)
Advocate,
Raipole Village, Ibrahimpatnam Mandal, R.R. District.
Cell No. 9703093181